తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

## పారవోలులో గడ్డివాములు దగ్ధం

### - నాలుగు లక్షల రూపాయలు ఆస్తి నష్టం



వెంకటగిరి, మే 3 ప్రభాతవార్త

మండలంలోని పారవోలు గ్రామంలో శనివారం అర్ధరాత్రి 4 గడ్డివాములు దగ్ధమయ్యాయి. గడ్డి వాములు దగ్ధం రావడంతో నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిలిందని బాధ్యతలు వాపోయారు. ప్రమాదానికి స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. ఆకతాయిలు గడ్డివాముల దగ్ధం చేసి ఉంటారని బాధితులు వాపోయారు. పశువులకు దాన లేకుండా పోయిందని ఆందోళన చెందారు. గ్రామస్తులే గడ్డివాములను కొంత మంది అగ్ని ప్రమాదం నుండి ఆపారు. న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# ముందే స్పందించి ఉంటే ఫలితాలు మరోలా..



## కొన్ని పాఠశాలల్లో వెనుకబాటు తనం

శ్రీకాళహస్తి, మే 3 ప్రభాతవార్త

ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ పాఠశాలల కన్నా మంచి ఫలితాలు వచ్చాయని టాపర్లకు ప్రోత్సహాకాలంటూ ఓ వైపు అధికారులు, మరో వైపు రాజకీయ నాయకులు హంగామా చేస్తున్నారు. అయితే ఇది అధికారుల గొప్పకాదనేది జగమెరిగిన సత్యం. అయితే ప్రతిభ కల్గిన విద్యార్థులున్నారు. వారిని పరీక్షలకు ముందు ప్రోత్సహించాల్సి ఉంది. గతంలో ప్రభుత్వ బ డుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించే వారు. రాత్రి పొద్దుపోయేదాక ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను చదివించే వారు. కానీ నేడు ఆ చొరవ ఏ ప్రభుత్వ బడిలోనూ లేదు. ఉపాధ్యాయులు వర్క్ టూ రూల్ అన్నట్లు పని చేస్తున్నారు. అంతేకాక విద్యార్థుల తల్లిదండ్రులు ఽకూడా తగిన శ్రద్ద వహించటం లేదు. అయితే ఈ ఏడాది కొందరు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల శ్రద్ధతో విద్యాశాఖకు మంచి పేరు వచ్చింది.

**సంస్కరణలతో పాటు పర్యవేక్షణ ఎంతో ముఖ్యం:**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యాశాఖ బాధ్యతలను తీసుకున్న నారాలోకేష్ ప్రభుత్వ బడుల్లో ఎన్నో సంస్కరణలు చేపట్టారు. మార్పుకు శ్రీకారం చుట్టారు. ఆయన విద్యావంతుడు కావటం విద్యప్రాధాన్యత తెలిసిన యువకుడు కాబట్టి వేలకొట్లు పెట్టుబడి పెడుతున్న విద్యాసంస్థ నుంచి ఫలితం కోరుకున్నారు. పలు సంస్కరణలు చేపట్టారు. సంస్కరణలు బాగానే ఉన్నా పర్యవేక్షణ కొరవడిందని చెప్పవచ్చు. పబ్లిక్‌పరీక్షలకు ముందు జిల్లా, మండల విద్యాశాఖాధికారులు చొరవ చూపాలి. పాలకుల శ్రమకు ప్రతిఫలం సాదించాలనే పట్టుదలను విద్యార్థుల ద్వారా సాధించాలి. కానీ అలా జరిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఈ దిశగా రాబోవు రోజుల్లో మార్పులు సంస్కరణలు అమలు జరగాలి. ఫలితాలు వచ్చిన తరువాత కలెక్టరేట్‌లో ఆయా పాఠశాలల్లో పాలకులు సత్కరించటం కాదు. ప్రతి బడిలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రత్యేక శ్రద్ద ఎంతో అవసరం. సత్ఫలితాలు సాదించిన వారిని సత్కరించి ప్రోత్సహించాల్సిందే. అదే ముందు ప్రణాళికలతో ముందుకు వెళితే ప్రతి బడి ఓ కార్పొరేట్ పాఠశాల అవుతుంది కదా అనే దిశగా అడుగులు వేయాలి.

**కొన్ని పాఠశాలలు ముందు: మరి కొన్ని వెనకడుగు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ బడులలో వచ్చిన ఫలితాలను ఒక సారి బేరీజు వేసుకుంటే మన పని తీరు ఎలా ఉతతందో అర్థమౌతుంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 25 ఉన్నత పాఠశాలలున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇందులో ఒక్క పానగల్ పాఠశాలలో తప్ప మిగిలిన అన్ని పాఠశాలల్లో ఇంగ్లీషుమీడియం స్థాయిలోనే సాగుతున్నాయి. అయితే ఈ పాఠశాలలో మాత్రం నూరు శాతం ఫలితాలు సాధించారు. ఏడు మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే అందరూ పాస్ అయ్యారు. శ్రీకాళహస్తి మండంలోని వెల్లంపాడులో 21 మంది పరీక్షలకు హాజరైతే 10 మంది పాస్ అయ్యారు. పానగల్ ఉన్నత పాఠశాల నుంచి 32 మంది హాజరైతే కేవలం 13 మంది పాస్ అయ్యారు. మున్సిపల్ బాబూ అగ్రహారం పాఠశాల నుంచి పరీక్షలకు హాజరైన వారిలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. అయితే ఇక్కడ నుంచి 143 మంది పరీక్షలకు హాజరైతే 97 మంది పాస్ అయ్యారు. 46 మంది తప్పారు. అక్కడ ఓ విద్యార్థి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించగా మిగిలిన విద్యార్థులు ఎందుకు వెనుకబడ్డారు? అంత మంది ఎందుకు ఫెయిల్ అయ్యారు అనే అంశంపై విద్యాశాఖ దృష్టి సారించాల్సి ఉంది. ప్రభుత్వం కోట్లు విద్యకు కేటాయిస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉండాలంటుంటే ఆచరణలో ఏం జరుగుతుంది? ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పరీక్షలకు ముందు నుంచే విద్యార్థులపై శ్రద్ద వహిస్తారు. వారికి ప్రతి రోజూ సాన పెడతారు. ముఖ్యంగా ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఆ చొరవ ఎందుకు ప్రభుత్వ పాఠశాలల్లో జరగటం లేదనే పరిశీలన జిల్లా ఉన్నతాధికారి గుర్తించాలి. అన్ని సదుపాయాలు కల్పించి పర్యవేక్షణ గాలికి వదలిపెడితే ఎంత కాలమైనా ఇలాగే ఉంటుంది.

విద్యాశాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి:

జిల్లా మండల విద్యాశాఖాధికారుల తీరు నిత్యం కార్యాలయాల్లో కూర్చొని రికార్డులను సమీక్షించటం తప్ప క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలించే విధానానికి స్వస్తి చెప్పారు. పరీక్షల తేదులు ఖరారు అయినప్పటి నుంచి విద్యాశాఖాధికారులు పాఠశాలల విద్యార్థుల ప్రోగ్రెస్‌ను తీసుకొని ఎక్కడ వెనుకబాటు తనం ఉందో అక్కడ ప్రత్యేక దృష్టి సారిస్తే సత్ఫలితాలు వస్తాయి! కానీ ఆ దిశగా చర్యల్లేవు. ఈ ఏడాది అయినా ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళితే రాబోవు రోజుల్లో ప్రతి పాఠశాలలోనూ ఓ టాపర్ ఉంటారు. నూరు శాతం ఫలితాలు సాధిస్తారనటంలో సందేహం లేదు.

ఈదురుగాలుల

# వాన బీభత్సం

### -తిరుపతిలో కూలిన చెట్లు,రెండు కార్లు ధ్వంసం



తిరుమల/తిరుపతి, మే 3ప్రభాతవార్తప్రతినిధి:

ఎండవేడికి తట్టుకోలేని ప్రజలకు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తిరుపతి జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వాన ఉపశమనం కలిగించింది. తిరుపతి నగరంలో గాలుల వానకు అనేక ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. నేలకొరిగి పార్కుచేసిన వాహానాలపై కూలడంతో కార్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. తిరుపతి నగరంలోని బాలాజీకాలనీ, కెటిరోడ్డు, అన్నారావు కూడలి, రుయా ఆస్పత్రి మార్గం ప్రాంతాల్లో భారీ వృక్షాలు కూలడంతో పార్కుచేసిన కార్లపై పడ్డాయి. చలువ పందిళ్ళు కూలాయి. .ఎక్కడా ప్రాణనష్టం సంభవించలేదు. బలంగా కురిసిన వర్షానికి తిరుపతి నగరంలో విద్యుత్ సరఫరాకు అంతకాయం ఏర్పడింది. మాస్కురోడ్డు ప్రాంతంలో , కపిలతీర్థం, శివజ్యోతినగర్, తిలక్‌రోడ్డు, ప్రాంతాల్లో వరదనీరు పొంగి రోడ్లుచెరువులను తలపింపజేశాయి. మళ్ళీ అక్కడక్కడ తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని, రెండు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గి ఆకాశం మేఘావృతమై ఉంటుందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

రేణిగుంట మండలంలో

## కూలిన చెట్లు, ఎగిరిన రేకులు

### కిందపడ్డ ట్రాన్స్‌ఫార్మర్లు
### విద్యుత్ సరఫరాకు అంతరాయం



రోడ్డు కట్టంగా పడిపోయిన చెట్టు

రేణిగుంట, మే 3 ప్రభాతవార్త

రేణిగుంట మండలంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. దాదాపు రెండు గంటల అత్యంత వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షం పడింది. ఈదురు గాలుల ప్రభావానికి పట్టణం, మండలంలోని అనేక గ్రామాల్లో చెట్లు పడిపోయాయి. దాదాపు 3 నుండి 4 గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లు కింద పడ్డాయి. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి విద్యుత్ అధికారులు తమ సిబ్బందితో కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డకట్టంగా భారీ చెట్లు పడిపోవడం, పెద్ద పెద్ద కొమ్మలు విరిగిపడ్డం, మండలంలోని జి పాలెం పంచాయతీ పద్మా నగర్ లో కొన్ని ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. రేణిగుంట పట్టణంలోని వినాయక నగర్ నందు ఓ ఇంటిపై చెట్టు పడడంతో రేకుల ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఉంటున్న సుందరమ్మకు గాయాలవ్వడంతో ఆమెను చికిత్స నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. రోడ్లపై చెట్లు పడడంతో ట్రాఫిక్ కు ఇబ్బంది ఏర్పడింది. రాత్రి 8 గంటల వరకు వినాయక ప్రాంతంలో రోడ్డు కట్టంగా పడిపోయిన చెట్లను అధికారులు తొలగించకపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారు. విద్యుత్ శాఖకు చెంది ఉన్నతాధికారులు సిబ్బంది స్పందించినప్పటికీ రేణిగుంటకు చెందిన ఓ లైన్మెన్ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి.

## ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష

### జిల్లావ్యాప్తంగా 97.2 శాతం హాజరు



తిరుపతి విద్య, మే 3 ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన నీట్ 2026 ప్రవేశ పరీక్ష ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యంత ప్రశాంతంగా ముగిసింది. మెడికల్ కోర్సుల్లో ప్రవేశం కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఉదయాన్నే హాజరయ్యారు. ఈ పరీక్షకు మొత్తం 4,542 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 4,415 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా సగటున 97.2 శాతం హాజరు నమోదైంది. పరీక్షకు గైర్హాజరైన వారి సంఖ్య 127గా ఉంది. పరీక్షా నిర్వహణలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజీ, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీ, పి.ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నెం.1, ఎస్.వి.యు క్యాంపస్ స్కూల్ వంటి ప్రధాన కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘా ఉంచడంతో పాటు, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించారు. సమయ పాలన విషయంలో నిర్వాహకులు ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు. ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజీలో అత్యధికంగా 700 మంది విద్యార్థులు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీలో 633 మంది, పి.ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 526 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా పరీక్ష ప్రక్రియ ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగడంతో అభ్యర్థులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షా పత్రాల సేకరణ మరియు తరలింపు ప్రక్రియను కూడా అధికారులు పారదర్శకంగా పూర్తి చేశారు.

## ఎంపీ, ఎమ్మెల్యే మధ్య కుదిరిన రాజీ

చిత్తూరు, మే 3 ప్రభాతవార్త:

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగింది. చిత్తూరు మున్సిపల్ కార్పొ టంషన్ పరిధిలో విధులు నిర్వర్తించే డ్వాక్రా నిధులకు సంబంధించి దళిత రిసోర్స్ పర్సన్‌కు తెలుగు మహిళా నాయకులకు మధ్య జరిగిన వివాదం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన నాయుడుల మధ్య చిచ్చుపెట్టింది. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ వర్గంకు మద్దతు పలికి వారితో పోలీసు ఫిర్యాదు చేయించడం, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు మరో వర్గానికి అండగా నిలవడంతో గత వారం రోజులుగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుల మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో దళిత ఆర్‌పిపై తెలుగు మహిళా నాయకులు దాడి జరిగిన సమయంలో ఇటు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, అటు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావులు స్థానికంగా లేకపోవడంతో ఇద్దరు అనుచరులు ఈ విషయంను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇటు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుపై అటు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుపై వున్నవి లేనివి చెప్పడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఓ క్రమంలో ఎమ్మెల్యే గురజాల గన్‌మెన్లను సైతం వెనక్కి పంపేశారు. ఈ పరిస్థితుల్లో ఎంపీ దగ్గమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు ఆదివారం ఎమ్మెల్యే గురజాల నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ మధ్య ఎలాంటి విభేధాలు లేవని, ఇకపై రావని, చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి ఇద్దరం కలసికట్టుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. చిత్తూరు మున్సిపల్



కార్పొరేషన్ కార్యాలయంలో ప్రస్తుతం పాలకవర్గం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు అధికారులపై పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ క్రమంలో డ్వాక్రా సంఘ సభ్యుల నుండి రుణ వసూళ్ళకు సంబంధించి చెంగ్రాయమిట్టకు చెందిన ఓ దళిత రిసోర్స్ పర్సన్‌కు డ్వాక్రా సంఘ సభ్యులకు మధ్య వివాదం ఏర్పడింది. ఈ వివాదంను సరిదిద్దడానికి రంగంలోకి దిగిన ఎమ్మెల్యే గురజాల అనుచర తెలుగు మహిళలు నేరుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంకు వెళ్ళి సంబంధిత రిసోర్స్ పర్సన్‌తో దురుసుగా ప్రవర్తించారు. దెబ్బలు తిన్న దళిత ఆర్‌పి నేరుగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళడంతో ఎంపీ స్పందించి సత్వరం ఆర్‌పిపై దాడి చేసిన మహిళలపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఎంపీ దగ్గుమళ్ళ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తన అనుచరులైన తెలుగు మహిళలపై ఎంపీ పోలీసు కేసు బనాయించడంతో ఎమ్మెల్యే గురజాల సీరియస్ అయ్యారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎంపీకి ఏం పని అని అలిగి తనకు ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్లు సైతం వద్దని వెనక్కి పంపారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే జగన్మోహన్‌నాయుడు , ఎంపి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావును ఆదివారం తన ఇంటికి పిలిచి విలేకరుల సమావేశం నిర్వహించారు.

## సురక్షిత తిరుపతి కోసం విస్తృత తనిఖీలు

-జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

## వాజ్పాయ్ సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదం

సినీ పక్కిలో గాలిలోకి ఎగిరిన కారు

## ఎండా కాలం పూర్తయ్యేవరకు ఎసిలు బిగించరా?

4లో

నాయుడుపేటలో

## శ్రీ పోలేరమ్మ జాతర ఘట్టం



నాయుడుపేట, మే 3, ప్రభాతవార్త

నాయుడుపేట గ్రామదేవత శ్రీ పోలేరమ్మ 52వ జాతర మహోత్సవం అట్టహాసంగా ఘటోత్వవముతో ఆదివారం ప్రారంభమైంది. ఆదివారం నుండి బుధవారం వరకు పోలేరమ్మ జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. జాతరలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ఘటోత్వమును విన్నమాల పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో విన్నమాల గ్రామం నుండి, పోలేరమ్మ మెట్టునిల్లుగా పిలవబడే శెట్టిపల్లి వారి వీధికి చేరుకున్నారు. ఘట్టంకు పూజలు నిర్వహించారు. అనంతరం గమిడిలును చూపిస్తూ పోలేరమ్మ ఆలయం వద్దకు చేరుకుని ఘట్టంకి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘట్టంను గ్రామ పొలిమేరల్లో ప్రతి గడపకు తిప్పుతున్నారు. పడమటి వీధిలో నిర్వహించబడే సాంస్కృతిక కార్యక్రమాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. కాగా మంగళవారం రాత్రి అమ్మవారి నిలుపు బుధవారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాన్నబాల సుబ్బారావు, ఆలయ వ్యవస్థాపక వారసులు నల్లబోతుల రామారావు, గ్రామ పెద్దలు ఆకుల కుబేరుమని, చాపల వెంకటేశ్వర్లు, వినుకొండ ధనంజయ కృష్ణారెడ్డి, హైమావతి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో

# మా సత్తా చూపెడతాం!



## తెలుగుతమ్ముళ్ళ అసమ్మతి రాగం

**ప్రభాతవార్త-తిరుపతి:**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ (టిడిపి)లో అంతర్గత అసంతృప్తి మళ్లీ బహిర్గతమవుతోంది. ప్రధానంగా నామినేటెడ్ పదవులు, పార్టీ హోదాల పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని తమ బలం చూపిస్తామని సంకేతాలిస్తున్నారు. ఈ పరిణామాలు పార్టీ భవి ష్యత్తు వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశ ముంది. జిల్లాలో పలువురు సీనియర్ నాయ కులు, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు తమకు సరైన ప్రాధాన్యం దక్కలేదని అలకతో ఉన్నారు. "అయిన వారికి ఆకుల్లో, కాని వారికి కంచాలలో అన్నట్టు" వ్యవహరించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వైసిపి నుంచి చేరిన నేతలకు, ఆర్థికంగా బలమైన వారికి ప్రాధాన్యం ఇచ్చారన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. 2020-21 గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో వైసిపి ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. సుమారు 90 శాతం సర్పంచ్ స్థానాలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్, కార్పొరేషన్ చైర్మన్ పదవులు వైసిపి ఖాతాలోకి వెళ్లాయి. చాలా చోట్ల ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం మినహా మిగతా అన్ని స్థానాల్లో వైసిపి విజయం సాధించింది. అయితే 2024 ఎన్నికలలో రాజకీయ సమీకరణాలు మారాయి. టిడిపి 11 స్థానాలు గెలుచుకోగా, జనసేన ఒక స్థానంలో విజయం సాధించింది. వైసిపి కేవలం రెండు స్థానాలకు పరిమితమైంది. ఈ విజయానికి కార్యకర్తల కృషి కీలకమని పార్టీ అధిష్టానం గుర్తించింది. అయితే పార్టీలో త్యాగాలకి గుర్తింపు లేదన్న భావన వ్యక్తమవుతోంది..ఎన్నికల సమయంలో వలస నేతలకు, కొత్తవారికి టిక్కెట్లు ఇచ్చినా కార్యకర్తలు దిగమింగి పనిచేసి పార్టీని గెలిపించా రని టిడిపి శ్రేణులు గుర్తుచేస్తున్నాయి. అధికారం లోకి వచ్చిన తర్వాత తమను పక్కన బెట్టడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కనీసం పార్టీ హోదా కూడా లేకపోవడంతో ఆశించిన సీనియ ర్లను పరిగణనలోకితీసుకోలేదని విమర్శి స్తున్నారు.

తిరుపతి జిల్లాలో ప్రత్యేక అసంతృప్తి:

సిఎం చంద్రబాబు సొంత తిరుపతి జిల్లాలో పరిస్థితి మరింత సున్నితంగా మారింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించిన వారికే ఎక్కువగా పదవులు దక్కా యన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీ ఆరంభం నుండి పనిచేస్తున్న నేతల్ని పక్కనబెట్ట బడ్డారన్న భావన పెరుగుతోంది. ఇక సామాజిక వర్గాల సమతౌల్యం విషయంలో కూడా అసంతృప్తి ఉంది. రెడ్డి, బలిజ, బీసీ వర్గాలతో పాటు వన్నె కుల క్షత్రియులకు సరైన ప్రాతినిధ్యం కల్పించ లేదని నేతలు అంటున్నారు. ఆయా వర్గాలలో అంతర్గత గుంపులు ఏర్పడుతున్నా యన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా నుంచి అధికార ప్రతినిధులు తమ వాణిని వినిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. తిరుపతికి చెందిన మాల్యాద్రి నాలెడ్జ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పటికీ స్థానిక సమస్యలపై స్పందన లేకపోవడం గుర్రుగా ఉన్నారు.

**-ముందున్న ఎన్నికలు హెచ్చరికలే!?**

ఈ నేపథ్యంలో వచ్చే సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ, మున్సి పల్, కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ప్రభావం ఏమిటో చూపిస్తామని అసంతృప్తి వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇది పార్టీకి అంతర్గతంగా హెచ్చరికగా భావించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వర్గాలను పక్కనబెట్టడం దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపే అవకాశముంది. స్థానిక స్థాయిలో సమన్వయం, సామాజిక సమతౌల్యం, పారదర్శకత వంట అంశాలను పునఃసమీక్షించాల్సినఅవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు. స్థానిక ఎన్నికలు

# నేడు కోడెల రాయస్వామి పెద్ద జాతర

**- వేలసంఖ్యలో వస్తున్న భక్తులు.. వెయ్యి దాకా గుడారాలు ఏర్పాటు !!**
**- 11 ఏళ్లకు ఓసారి జరిగే జాతర.. పోటెత్తుతున్న కురబ కులస్తులు !!**

కుప్పం, మే 3 ప్రభాతవార్త

మండలంలోని జరుగు,సలార్లపల్లి గ్రామాల సమీపంలో వెలసిన శ్రీ కోడెల రాయస్వామి,శ్రీ కుందాని లక్కమ్మస్వామి పెద్ద జాతర సోమవారం జరగనుంది. ఈజాతరకు సంబంధించి ఇప్పటికే వేల సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకున్నారు. ఆలయ సమీపంలో ఇప్పటికే సుమారు వెయ్యి దాకా భక్తులు గుడారాలు వేసుకున్నారు. ఈజాతరకు కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు ప్రాంతాల్లో ఉన్న కురబ కులస్తులు భారీగా పోటెత్తుతున్నారు. 11 ఏళ్లకు ఓ సారి నిర్వహించే ఈ పెద్ద జాతరను కురబ కులస్తులు అత్యంత భక్తి







శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం నాడు నాగులకు పాలుపోయడం, స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహిస్తారు. మొక్కులు కలిగిన భక్తులు తలలపై టెంకాయలు పగలగొట్టుకుంటారు.అలాగే అగ్నిగుండం, పచ్చిగెరిగ, రథోత్సవం, పల్లకి ఊరేగింపు, బాణవేడుకలు నిర్వహిస్తారు.

**ప్రభుత్వం తరపున పకడ్బందీ ఏర్పాట్లు :**

11 ఏళ్లకు నిర్వహిస్తున్న పెద్ద జాతరకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రభుత్వం తరపున అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు, ప్రజలకు విద్యుత్ ఆటంకం లేకుండా సుమారు 60లక్షలకు పైగా వ్యయంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంభాలు కొత్తవి ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. అలాగే కడ ద్వారా ప్రజలకు మొబైల్ మరుగుదొడ్లు, స్నానపు గదులను సైతం ఏర్పాటుచేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎన్టీఆర్ సుజల ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఇక కుప్పం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను గుడ్లనాయనపల్లి వరకు నడుపుతున్నారు. కాగా జాతరకు సంబంధించి కురబ కులస్తులు పెద్ద ఎత్తున ఇప్పటికే ఆటోలు, ట్రాక్టర్లు, టెంపోల ద్వారా పెద్ద ఎత్తున జాతర ప్రాంతంకు చేరుకున్నారు. పోలీసుశాఖ సైతం గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటోంది. సోమవారం వివిధ ప్రాంతాలనుంచి కురబ కులస్తులు భారీగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

## మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**రైల్వే కోడూరు సిఐ చంద్రశేఖర్**

రైల్వే కోడూరు రూరల్, మే 3 ప్రభాతవార్త



రైల్వే కోడూరు నియోజకవర్గంలోని యువత మాదకద్రవ్యాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటి జోలికి వెళ్తే భవిష్యత్తు నాశనం అవుతుందని రైల్వే కోడూర్ టౌన్ సిఐ సి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం రైల్వే కోడూరు మండలంలోని మైసూరు వారి పల్లె మార్కెట్ యార్డు వద్ద మాదకద్రవ్యాల పట్ల పట్టణంలోని పలువురి నాయకులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని యువత, విద్యార్థులు మరియు ఆటో రంగాలకు చెందిన పలువురిని పిలిపించి ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి మాదకద్రవ్యాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని దీనిపై ప్రభుత్వం సీరియస్గా ఉందని అన్నారు. యువత చెడిపోవడానికి ప్రథమ కారణం మాదకద్రవ్యాలే అని దీనిని సమాజానికి దూరంగా ఉంచాలని ఉద్దేశంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎంతటి వారైనా ఇటువంటి వాటికి అలవాటు అయిన వారిని తప్పక శిక్షి స్తామని వారు హెచ్చరించారు. భవిష్యత్తును నాశనం చేసుకోకుండా యువత మేలుకోవాలని ఆయన సూచించారు. దీనిపై కరపత్రాలతోనూ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నామని యువత దీనిపై దూరంగా ఉండాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలను కూడా ప్రస్తావిస్తూ వీటి పట్ల కూడా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అత్యవసరమైతే డయల్ 100, 112,1939 లాంటి ఎమర్జెన్సీ నెంబర్ల పైన సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు రూరల్ సీఐ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీ ్మ ప్రసాద్ రెడ్డి, మండలానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి : తహసిల్దార్ యామిని

ఓబులవారిపల్లి, మే 3 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వులు మేరకు సోమవారం రోజు ఓబులవారిపల్లి మండలం కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ యామిని ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుదేశించి మాట్లాడుతూ పై అధికారులు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతుందని ఈ వేదికలో రైతులు సంబంధించిన భూ సమస్యలు అలాగే ప్రజా సమస్యలు పరిష్కార మార్గాలు చూపబడునని ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని ఆమె సూచించారు.

## నేడు శివయ్యకు ధారా పాత్ర

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరునికి సోమవారం ధారా పాత్రను ఏర్పాటు చేయనున్నారు.వేసవి కాలంలో రోహిణి కార్తె సందర్భంగా మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్రను ఏర్పాటు చేస్తారు. ఈ పాత్ర నుంచి ఒక్కొక్క బొట్టు నీరు కారుతూ ఉంటుంది. రోజంతా ఇలాగే కారుతుంటుంది.అగ్ని నక్షత్రం ప్రారంభంలో వేడిని తగ్గించటానికిదారాపాత్రను ఏర్పాటు చేసి శివయ్యకు చల్లదనాన్ని కల్గిస్తారు.ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## న్యాయ శాస్త్రంలో సౌజన్యకు డాక్టరేట్



యూనివర్సిటీ(తిరుపతి),మే 3ప్రభాతవార్త:

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని పి. సౌజన్య కు డాక్టరేట్ అందజేశారు.న్యాయ శాస్త్ర విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ఇందిరా ప్రియదర్శిని పర్యవేక్షణలో " యుతనేసియ ఇన్ ఇండియా : లీగల్ ఇష్యూస్, ఛాలెంజస్ అండ్ ఇంప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని పి. సౌజన్య సమర్పించారు. అందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన తప్పనిసరి

**డిఎస్పి పార్థసారథి**

రామకుప్పం, మే 3 ప్రభాతవార్త



సమాజంలో మహిళలకు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, గ్రామీణ సీఐ మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, ఆత్మహత్యయత్నాలు జరుగుతున్న సమాజంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల భద్రత మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యువత గంజాయి, సారాయి మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని తెలిపారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపరాదని, రోడ్డు భద్రత, హెల్మెట్లు విధిగా ధరించాలన్నారు. గ్రామ వీధుల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట మోహన్, పోలీస్ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటో రైటప్ ఆర్ కె పి

## పాడి రైతులను ఆదుకునేందుకే చాప్ కట్టర్లు పంపిణీ

**టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్**

శాంతిపురం, మే 3 ప్రభాతవార్త



పాడి రైతులను ఆదుకున్నేదుకోసమే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పాడి రైతులకు చాప్ కట్టలను అందిస్తోందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాల వద్ద 14 మంది రైతులకు చాప్ కట్టర్లను అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతోందని పాడి రైతులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఏడి సతీష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం రూ20250 లకే సబ్సిడీ ద్వారా వీటినందిస్తుందని పేర్కొన్నారు. ఎవరైనా రైతులు ఇంకా కావాలని అనుకుంటే వెంటనే పశువైద్య కేంద్రంలో సంప్రదించాలని పేర్కొన్నారు. చాప్ కట్టర్ ద్వారా పాడి రైతులకు గడ్డి వృధా కాదని దీని ద్వారా పశువులు మేత బాగా తింటాయని అధిక పాలు దిగుబడి వస్తుందని పేర్కొన్నారు.నేతలు కేదారినాథ్, శివ, రైతులు పాల్గొన్నారు.

## మద్యం షాపులో చోరీ.

శాంతిపురం, మే 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పాలారు నది సమీపంలో ఉన్న వి.ఎం. ఎస్. బ్రాందీ షాప్ లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఈ బ్రాందీ షాపు పాలారు నదికి సమీపంలో మండల కేంద్రానికి కొంత దూరంలో ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలిసింది. దాదాపు 15 వేల రూపాయలు నగదు, 70 వేల రూపాయలు విలువ చేసే వివిధ రకాల మధ్యాన్ని తీసుకెళ్లినట్లు తెలిసింది. రాళ్ల బూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మఠం వద్దగల జూనియర్ కళాశాలకు ఎదురుగా ఉన్న పెయింట్ల దుకాణంలో కూడా చోరీ జరిగినట్లు తెలిసింది. ఫోటో రైటప్ ఎస్ పి ఎం 1

## శయనోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కుప్పం, మే 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీ రాధాకృష్ణ రోడ్‌లో నెలకొన్న శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి స్వామివారికి శయనోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామివారికి అభిషేకం, వసంతోత్సవం నిర్వహించారు. ఆలయం వద్ద ధ్వజాఅవరోహణ చేశారు. ఆలయ ప్రాంగణం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పూరిల్లు ధ్వంసం

గుడిపాల, మే 3 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామభద్రాపురం పంచాయతీ చుక్కావారిపల్లి గ్రామంలో నివాసం వుంటున్న శంకర్‌గౌడ్ పూరిల్లు ఆదివారం జోరుగా వీచిన గాలులతో ఇంటి పైకప్పు ధ్వంసం అయ్యింది. భారీ గాలులతో చుక్కావారిపల్లిలో ఓ పూరిల్లు పైకప్పు ధ్వంసం అయ్యిందని సమాచారం తెలుసుకున్న ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి శంకర్‌గౌడ్ ఇంటి వద్దకు చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్‌కు తక్షణ సహాయంగా కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులను అందించి ఆదుకున్నారు. ఎమ్మెల్యే, తహసిల్దారుల దృష్టికి ఈ విషయంను తీసుకెళ్ళి ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తానని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షణ్ముగం, దేశం నాయకులు వినోద్, వెంకటేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలను కలిసిన డిసిసి అధ్యక్షుడు రమేష్‌బాబు



చిత్తూరుహెల్త్, మే 3 ప్రభాతవార్త:

ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిలాను డిసిసి అధ్యక్షులు రమేష్‌బాబు ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రమేష్‌బాబు పిసిసి అధ్యక్షురాలు షర్మిలాకు జిల్లాలో పార్టీ స్థితి గతులను వివరించి కాంగ్రెస్‌లో బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి తన ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, మే 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తమ ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని క్షేత్ర స్థాయిలో తమ అధికారులతో పరిశీలించి సత్వరం న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**

చిత్తూరు, మే 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారులు తమ కార్యాలయాల్లో 'మీకోసం టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ 1100' బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అర్జీదారులు తాము ఇచ్చిన అర్జీకి సంబంధించి ఇప్పటి వరకు పరిష్కారం లభించకుంటే 1100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరు హాజరు కావాలని, అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు విధిగా హాజరై ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## కృత్రిమ ఇసుక తయారీకి పాల్పడితే చర్యలు : డిఎస్పీ

కుప్పం, మే 3 ప్రభాతవార్త



కృత్రిమ ఇసు క తయారీ, విక్రయాలను ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు. కుప్పం డివిజన్ పరిధిలో ఇటీవల కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలపై దాడులు చేపట్టి ధ్వంసం చేసినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్ వాడుతూ మట్టి నుంచి ఇసుకను తయారు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే సహించేది లేదన్నారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి ఏదేని సమాచారం ఉంటే ప్రజలకు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తాము 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబంకు ఎమ్మెల్యే గురజాల ఆర్థికసాయం

వి.కోట, మే 3 ప్రభాతవార్త



వి.కోటలో ఇటీవల హత్యకు గురైన జర్నలిస్ట్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబాన్ని ఆదివారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పరామర్శించారు. ఆదివారం వి.కోటలో జగన్ నివాసంకు చేరుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబీకులు, పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పిల్లల చదువుకోసం లక్ష రూపాయల ఆర్థికసాయం అందించారు. కూటమి ప్రభుత్వంతోపాటు తాను కూడా అండగా ఉంటానని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు

రామకుప్పం, మే 3 ప్రభాతవార్త



రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, జిల్లా నేత నారాయణ చారి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కెంచనబళ్ళ గ్రామంలో నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రుతుపవనాల వర్షాలతో వేరుశనగ అనుప , కందులు, వరి, మొక్కజొన్న ,ఉలువలు, పెసలు, తదితర ప్రకృతి పంటలను రైతులు సాగు చేయాలన్నారు. దీంతో ఆహారపు అలవాట్లు మారితేనే మంచి ఆరోగ్యం లభిస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అనేక విధాల ప్రోత్సాహాలు అందిస్తుందని తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నందా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాలరాజు, సుబ్రి, సుబ్రహ్మణ్యం, గుణశేఖర్, నరేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అరటిసాగు రైతులకు శిక్షణ



శాంతిపురం, మే 3 ప్రభాతవార్త

శాంతిపురం మండలం అబకలదొడ్డి రైతు సేవా కేన్ద్ర నందు అరటి రైతులకు శిక్షణా కార్యక్రమం ఉద్యాన శాఖ తరపున నిర్వహించారు. శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుతం అరటి లో గెలల ప్రారంభ దశ నుండి కోత వరకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు తెలియజేసారు . మొదటగా పూమొగ్గ ఆకాశం వైపు చూస్తున్నపుడు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి లీ తో బడ్ ఇంజెక్షన్ ఇవ్వడం వలన కాయల మీద తామర పురుగులు ఉధృతిని తగ్గించుకోవచ్చు న్నారు. ఒక వేళ ఇప్పటికే గెలలు ప్రారంభం అయివుంటే మగ పూవులను తీసివేసిన తర్వాత అజాక్సీస్ట్రోబిన్ 1మీ లీ+ ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి లీ+ 0050 5 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల న్నారు. చివరి హస్తం విచ్చుకున్నాక గెలలకు నీలి రంగు లేదా తెలుపు రంగు కవర్లను తొడగాలి. గెలల నాణ్యతకు పొటాషియం మొబైలిజింగ్ బాక్టీరియా 100 మి. లీ 200 లిటర్లలో కలిపి సాయంత్రం సమయం లో డ్రిప్ ద్వారా ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్ చంద్రకళ, కడ సభ్యులు సుగుణమ్మ, విజయ్ కుమార్ గారు, ఉద్యాన సహాయ సంచాలకులు పల్లవి గారు, ఉద్యాన అధికారి వింధ్య, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నిత్యం చోరీలు: భద్రత ప్రశ్నార్థకం



తొట్టంబేడు,మే 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుటకు ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారు. అయితే ఈ ఫలితాలు ఎ ఒదుకో గ్రామ స్థాయికి చేరటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంటుంది. ఈ నేపధ్యంలో ప్రస్తుతం సెలవులు. పాఠశాలల్లో చోరీలు జరుగుతున్నాయి. ఇది అరికట్టాలంటే ప్రతి పాఠశాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇటీవల మండలంలోని గుండేలు గుంట పాఠశాలలో చోరీ జరిగింది. పిల్లలకు విద్యాబోధన చేసే ఐ ఎఫ్‌పి ప్యానల్‌ను దొంగలు తీసుకెళ్ళారు. అయితే ప్రతి ఏడాది పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. ఈ నిధులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే అలా కాకుండా ప్రభుత్వం చొరవ చూపి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పాఠశాలలో చోరీలు జరిగినపుడు పాఠశాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు ఇస్తే తీసుకోవటానికి కూడా పోలీసులు సుముఖత వ్యక్తం చేయటం లేదని వాపోతున్నారు. చోరీలు జరిగినపుడు పోలీసులు కనీసం విచారణ కూడా జరపటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### పాఠశాలల్లో చోరీలు:

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చి దిద్దుటకు ప్రత్యేక ప్రణాళికలతో సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. అయితే వాటిని అమలు పరచటంలోక్షేత్రస్థాయిలో విద్యావ్యవస్థ చొరవ చూపటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది. ప్రస్తుతం దొంగలు పాఠశాలలను వేదిక చేసు కుంటున్నారు. ఇక్కడ ఉన్న కంప్యూటర్లు విలువైన ఆట వస్తువుల్ని చోరి చేస్తున్నారు. పాఠశాల విద్యా కమిటిలు ఏర్పాటు చేస్తున్నారు. వారు పాఠశాల పర్యవేక్షణకు కొంత నిధులు సమకూర్చుకోవాల్సి ఉంది.

# టీటీడీ కల్యాణ మండపం త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే

సత్యవేడు, మే 3 ప్రభాతవార్త:



సత్యవేడులో నిర్మిస్తున్న టీటీడీ కల్యాణ మండపం పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే సత్యవేడు చేరుకుని టీటీడీ కల్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అక్కడే ఉన్న కాంట్రాక్టర్ విక్రమ్‌కు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం సత్యవేడు గంగజాతరకు ఆహ్వానం నిమిత్తం వచ్చిన జాతర కమిటీకి రూ.10 వేలు నగదును ఎమ్మెల్యే విరాళంగా అందించారు. మదనంబేడు గ్రామానికి చెందిన రిపోర్టర్ రామచంద్రయ్య కుమారుని వివాహంనేడు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వారి స్వగృహానికి చేరుకుని వధూవరులను ఆశీర్వదించి, రామచంద్రయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి నాగలాపురం చేరుకుని పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, సత్యవేడు గంగజాతర కమిటీ అధ్యక్షులు గోపిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగులకు వితరణ

తొట్టంబేడు, మే 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం రోగులకు వితరణను ఆందించారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు పలు సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా డాక్టర్ ఎస్‌సివి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సేవలో తరించిన నాయకుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. ప్రజాసేవలోనే కాకుండా ఆద్యాత్మికరంగంలో తనదైన శైలిలో సాగుతున్న నాయకుని జన్మదిన వేడుకల సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను నిర్వహించటం తమ అదృష్టమని అభిమానులు వివరించారు. ఈ సందర్బంగా రోగులకు రొట్టెలు, పాలు, పండ్లును డాక్టర్ శ్రీకాంత్ అందించారు. ఆయనతో పాటు తెలుగుయువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా కమిటి సారధ్యంలో ఉచిత ఒడుగులు

తొట్టంబేడు, మే 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణ మహబూబ్ సుబహాని జెండా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఒడుగుల కార్యక్రమమును ఆర్గనైజర్ షేక్ మీర్జాన్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని ఈదులగుంట షాదీమహల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి పట్టణ పెద్ద మసీదు ఇమామ్ షేక్ రెహన్ సాహెబ్ హాజరయ్యారు. 120 మంది నిరుపేద ముస్లింసు పిల్లలకు ఉచితముగా వెంకటగిరి డాక్టర్ షాజహాన్ కుమారుడు అహ్మద్ భాషా ఒడుగులు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అహమ్మద్ భాషా మాట్లాడుతూ నిరుపేదలైన ముస్లింలకు సుమారు 20 సంవత్సరాల నుంచి తన తండ్రి ఉచిత సేవలు అందించగా ఆయన మరణానంతరం తాను ఈ సేవలను చేపట్టి నిరుపేదలకు ఉచిత సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఉచితవడుగులు కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి కాకా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ కార్యక్రమాన్నికి విచ్చేసారన్నారు. ఈ కార్యక్రమములో కమిటీ అధ్యక్షులు మీర్జాన్ సాహెబ్, చాన్ భాష, ఇస్మాయిల్ తిరుపతి జిల్లా వరల్డ్ హ్యూమన్ రైట్స్ రెసిడెంట్ అబ్దుల్ కలాం, లాల్ భాషా, గౌస్, ఆరిఫ్ భాష, రహీం, కాలేశా వహీద్ సైకిల్ షాప్ కాలేసా ముస్లిమ్స్ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# నేడు జరిగే ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించుకోండి - తహసీల్దార్

పుత్తూరు రూరల్, 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం పుత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరిగే ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్క రించుకోవచ్చునని ఆయన తెలిపారు. కావున మండలంలోని ప్రజలు తమ సమస్యలు ఇక్కడే పరిష్కరించు కోవచ్చునని వారు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 8న సామూహిక ఉపనయన మహోత్సవం

తిరుపతి, మే 3 ప్రభాతవార్త:



స్థానిక ఎన్‌జీవో కాలనీలో తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి కార్యాలయంలో 8వ తేదీ సామూహిక ఉపనయన మహోత్సవాన్ని రేణిగుంటలోని రాజరాజేశ్వరి జ్ఞానపీఠంలో నిర్వహించబడుతుందని జిల్లా అధ్యక్షుడు వెన్నెల కంటే కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు రెడ్డిప్రకాష్‌లు తెలియజేశారు. మే నెల 8న వైశాఖమాసం, వృషభ లగ్నమందు ఉదయం 7 గంటల నుంచి 8.20 గంటల లోపు ఉపనయన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుటకు శుభ ముహూర్తంగా పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజరాజేశ్వరి జ్ఞానపీఠం స్వామి శ్రీ కోదండరామాచార్యులు(మూర్తిస్వామి), లక్కీ ఫౌండేషన్ చైర్మన్, శ్రీ సత్య వెంకటేశ్వరరావు(సాయిరాం), ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, రాష్ట్ర కార్యదర్శి వేదం హరిప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ సద్వినియోగం చేసుకుని ఉపనయన కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు బాలాజీరావు ఫోన్ నెం.9440855423కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే దూర ప్రాంతాల నుంచి ముందు రోజు ఇచ్చేవారికి వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని సంఘాల బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరికి స్వధర్వంగా ఆహ్వానిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బాలాజీశర్మ, సూళ్లూరుపేట శివకుమార్, తిరుచానూరు కల్యాణకుమార్, డాక్టర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లారిపట్టులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పుత్తూరు రూరల్, మే 3 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపాలిటీ 5వ వార్డు పిల్లారిపట్టు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తక్షణమే స్పందించి పరిష్కరించారు. గ్రామ ప్రజలు తాగునీటి కొరతపై తెలియజేయడంతో వెంటనే చర్యలు తీసుకుని కొత్త బోరువెల్ తవ్వించి, దానికి మోటారు అమర్చించి నీటిసౌకర్యాన్ని కల్పించారు. ఈ బోరు మోటారును చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి చేతుల మీదుగా తాగునీటిబోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యను వెంటనే గుర్తించి ఆలస్యం చేయకుండా తాగునీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు ప్రశంసనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నాగరాజు యాదవ్, యూనిట్ ఇన్‌చార్జి ఏళుమలైరెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లానూతన కమిటీ ఎన్నిక

సత్యవేడు, మే 3 ప్రభాతవార్త:





సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు పట్టణంలోని బేరసిటి కల్యాణ మండపం వద్ద జరిగిన జిల్లా 10వ మహాసభలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా అధ్యక్షులుగా తలారి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజులు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే వాళ్ళ సమస్యలు పరిష్కారం కొరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా తలారి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులుగా వందవాసి నాగరాజు, నలుగురి రమణయ్య, కలపాటి గురవమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులుగా రాజగోపాల్, అముదా, వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుగా కె.కృష్ణయ్య, ఎల్లయ్య(సత్యవేడు), సుబ్బయ్య (వరదయ్య పాళెం), బాల గురవయ్య(బుచ్చినాయుడు కండ్రిగ), ఆర్.మురుగేష్(నాగలాపురం), శంకరయ్య (కేవీబీపు రం), రామచంద్రారెడ్డి(పిచ్చాటూరు), టి.గురవయ్య (శ్రీకాళహస్తి), బజ్జ శివయ్య(కోడూరు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మరొక ముగ్గురు సభ్యులను కో-ఆప్షన్ చేసుకోవాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు సహకారం అందించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు సంఘ మిత్రలకు సెల్‌ఫోన్లు పంపిణీ


పులిచెర్ల, మే 3, ప్రభాతవార్త



పులిచెర్ల మండలంలోని ఎన్ఆర్ఈజిఎస్ కార్యాలయంలో ఈ నెల 4వ తేది సోమవారం ఉదయం 9 గంటలకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబురెడ్డి) ఆధ్వర్యంలో సంఘమిత్రలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సోమల, సదుం,పులిచర్ల, రొంపిచర్ల, మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిత్యాన్నదాన పథకానికి విశాఖ వాసుల విరాళం

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఇక్కడ నిర్వహిస్తున్న సేవల్లో నిత్యాన్నదాన పథకానికి విరాళాలు అందించిన వారికి 80జి.ప్రకారం ఆదాయపు పన్నుమినహాయింపు లభిస్తుంది. దాంతో భూరి విరాళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్టణం చోడవరం ప్రాంతానికి చెందిన ఎన్ వెంకటరమేస్ దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న నితాన్యన్నదాన పథకంలో భోజనం చేసారు. వెంటనే స్పందించారు. ఎఇఓ వమోహన్‌ను కలసి తాము నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇవ్వాలని కోరారు. వెంకట రమేష్ దంపతులు రూ.1.25లక్షలు విరాళాన్ని దేవస్థానంకు అందించారు. ఈ సందర్బంగా ఎఇఓ మోహన్ వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

### హైదరాబాదుభక్తుల విరాళం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదు యార్వల్‌కు చెందిన శివ్వం ది లీప్ కుమార్ దంపతులు విరాళాన్ని అందించారు. పలుమార్లు శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసిన వారు ఎఇఓ మోహన్‌ను కలసి తాము విరాళం అందించనున్నట్లు వివరించారు. రూ.51,111లు చెక్కును అందించారు. వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అ ఒదించారు.

# తిరుపతి డివిజన్

## పెండ్లిమండపం వద్ద పేదలకు అన్నదానం

నిత్యసేవకులు ఎస్‌సివి

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త




శ్రీకాళహస్తిలోని ఎపెండ్లి మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు జన్మదిన సందర్బంగా ఇక్కడ పేదలకు అన్నదానం ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా డాక్టర్ ఎస్‌సివి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాలుగా రాజకీయాల్లో పేదలకు సేవలందిస్తున్న ఎస్‌సివి నాయుడు నిత్యం ప్రజా సేవలోనే ఉంటారన్నారు. ఆయన హాయంలో ంరైతులకు సాగునీరందించుటకు ప్రభుత్వాలతో రాజీలేని పోరాటాలు సాగించి సత్ఫలితాలు సాధించారన్నారు. శాసనసభ్యుడుగా ఆయన శ్రీకాళహస్తి మండల రైతులను సస్యశ్యామలం చేయటానికి సోమశిల-స్వర్ణముఖి కాలువకు అప్పటి సిఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ద్వారా రూ.432కోట్లు నిధులు ఇప్పించారన్నారు. నేడు రాజీవ్‌నగర్ నిర్మాణ కర్త ఆయనే అన్నారు. ఏడు వేలమందికి ఇక్కడ నివాసానికి అవకాశం కల్పించారన్నారు. తొట్టంబేడు మండలంలోని పలు చెరువులకు సాగునీరందించుటకు తూములతో పాటు బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని రైతులకు సాగునీటి కాలువలను తవ్వించటంలో కీలకంగా వ్యవహరించారని ఎస్‌సివి శ్రీకాంత్ అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాల్లో శ్రీకాంత్‌తో పాటు యువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిస్కార వేదిక

కేవీబీ పురం, మే 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం కేవీబీ పురం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తనూజ, ఎంపీడీవో మాలతిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి, సమయానుకూలంగా పరిష్కారం పొందేందుకు ఒక సమర్థవంతమైన వేదికను అందించడం లక్ష్యంగా ఉందన్నారు. రెవెన్యూ, భూ వివాదాలు, సంక్షేమపథకాలు, పెన్షన్లు, ఇతర ప్రజా సేవలకు సంబంధించిన సమస్యలు ఈ సమావేశంలో స్వీకరించబడతాయన్నారు. సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటారని, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే సూచనలు జారీ చేసి ఫిర్యాదుల త్వరితపరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వారు తెలిపారు. కేవీబీ పురం మండలం ప్రజలు తమ సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంకు వెళ్లాల్సిన పని లేదని, ఇక్కడే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు అర్జీతో పాటు ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నెంబర్లు, ఇతర నకలు సమర్పించి సమర్థవంతమైన పరిష్కారం పొందాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





వైద్య శిబిరంలో పేషెంట్లకు పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నాగలాపురం, మే 3 ప్రభాతవార్త:

నాగలాపురం మండలం జానకాపురం గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లేట్ డాక్టర్ ముత్యాల చిన్నికృష్ణుడు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత అంకాళ పరమేశ్వరి జాతర సందర్భంగా ఈ శిబిరాన్ని కార్య నిర్వాహకుడు ప్రతాప్‌నాయుడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రామచంద్రన్(ఎంబీబీఎస్, నాగలాపురం) హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సేవాభావంతో ప్రతాప్‌నాయుడు ఈ శిబిరాన్ని నిర్వహించడం విశేషం. శిబిరంలో పలు వైద్య విభాగాలకు చెందిన ఉచిత సేవలు అందించారు. తిరుపతికి చెందినఅగర్వాల్ హై ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డీబీఆర్ ఆస్పత్రి తిరుపతి ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(ఎండీ డీఎం ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్) ఉచిత గుండె పరీక్షలు నిర్వహించి, ఈసీజీతో పాటు అవసరమైన మందులు అందించారు. డాక్టర్ మధు కృష్ణారెడ్డి(ఎంఎస్ ఆర్థో) ఆధ్వర్యంలో ఎముకలు, కీళ్లు, నరాల సంబంధిత సమస్యలకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ రేణుక(బీడీఎస్ నాగలాపురం) ద్వారా ఉచిత దంత వైద్యసేవలు అందించగా, డాక్టర్ సి.జయప్రకాష్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి జానకాపురం, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రతాప్ నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం స్థానికంగా మంచి స్పందన పొందింది.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష ఆదరణ

నింద్ర, మే 3 ప్రభాతవార్త :

మండలంలోని అగరం గ్రామంలో అదివారం శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటి హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరానికి మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు. ఈసందర్బంగా ముఖ్యఅథిది మండల యంపిపి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నివాసము వుంటున్న పేద ప్రజలు ఉచిత వైద్యశిభిరం ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రయివేట్ ఆసుపత్రిలో వెళ్ళి టెస్టులు చేయించుకొని తమకు వచ్చిని రోగాన్ని నివారించుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో కుప్పానాయుడు, రమేష్, వెంకటేశులురెడ్డి, మురళీనాయుడు, నదియా, సుబ్రమణ్యంశెట్టి తదితరులు పాల్గోన్నారు.



## నిత్యాన్నదాన పథకానికి ఒంగోలు వాస్తవ్యులు విరాళం

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఒంగోలుకు చెందిన భక్తులు విరాళం



అందించారు. ఆదివారం ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఒంగోలుకు చెందిన రావిపాటి శ్రీనివాసరావు శిరీష దంపతులు నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇవ్వాలని కోరారు. ఇఓ ఛాంబర్‌లో ఎఇఓ మోహన్‌కు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా రూ.51,111లు అలాగే లోబావిలో నిర్వహిస్తున్న గోశాలలో గోవుల రక్షణకు గోసంరక్షణ నిధిగా రూ.25,116లు అందించారు. వారికి ఆలయ మర్యాదలతో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ



సూళ్లూరుపేట, మే 3 ప్రభాతవార్త: గ్రంథాలయంలో కంప్యూటర్ ప్రాథమిక శిక్షణ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి ఎన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. గ్రంథాలయ వారోత్సవాల భాగంగా ఈ వేసవి సెలవులను విద్యార్థులు విజ్ఞానదాయకంగా మార్చుకోవాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణను ఏర్పాటు చేశారు. కంప్యూటర్ భాగాలు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంటర్నెట్ ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో తప్పులు లేకుండా టైపింగ్ చేయడం గురించి వివరించారు. విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్‌లకు ఉపయోగపడే ఎంఎస్ వర్డ్, ఎం.ఎస్. ఎక్సెల్ మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల తయారీపై ప్రత్యక్ష ప్రదర్శనలతో కూడిన శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బిడిసియల్ వంకా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## శ్రీ శ్రీశ్రీ పోలేరమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు



తడ, మే 3 ప్రభాతవార్త: తడ మండలం అండగుండాల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నారు. సోమవారం నుండి గురువారం వరకు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పోలేరమ్మను పూజిస్తూ నాలుగు రోజులపాటు అండగుండాల గ్రామస్తులు జాతర నిర్వహిస్తు న్నారు. పోలేరమ్మని భక్తిశ్రద్ధలతో పూజించి పూజలు నిర్వహిస్తే గ్రామం పాడిపంటలతో కళకళలాడుతుంది గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉంటారని గ్రామస్తుల నమ్మకం ఈ జాతరకు ప్రత్యేకత ఉంది 36 సంవత్సరాల తర్వాత జాతర నిర్వహించడం విశేషం గ్రామస్తులందరూ కలసికట్టుగా జాతరకు ఏర్పాట్లు చేశారు చుట్టుపక్కల గ్రామస్తులు పోలేరమ్మ జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని అండగుండాల గ్రామస్తులు పిలుపునిచ్చారు.

## సేవలు చేయటమే నా లక్ష్యం



వాకాడు, మే 3 ప్రభాతవార్త: వేసవి తాపం నుంచి ఉపసమనం కల్పించటమే లక్ష్యమని వెన్నెల సంచి వారణాసి వెళ్లే గంగ కావేరి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం స్వర్గీయ విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ముప్పవరపు ఆదిలక్ష్మి పేరిట ఏర్పాటు అయిన ఎంవి రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవ సందర్భంగా ట్రైన్‌లో ప్రయాణం చేసే ప్రయాణికులు అందరికి రాజస్థాన్ రాష్ట్రంలోని జోదపూరు వద్ద సీతల పానీయాలను పంపిణి చేసారు. కాశీ యాత్ర కార్యక్రామంలో భాగంగా ఎంవి రావు, ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు ఫౌండేషన్ ఛైర్మెన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, సెక్రటరీ ఎం.విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఎం.రాజ్యలక్ష్మి ఏవి సాంబశివ రావు, ఎం.సుధారాణి, ఏ.వి. ప్రసాద్ రావు తోటి ప్రయాణికులు పాల్గొని వేసవి తాప్పాన్ని నుంచి ఉపసమానం పొందారు.

## పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

పెళ్లకూరు, మే 3 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను ప్రతి సోమవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించబడునని మండలంలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమంలో సంప్రదించి వారి ఫిర్యాదులను అందజేసి తప్పనిసరిగా రసీదు పొందవలెనని తద్వారా మీ సమస్య నిర్దేశించిన కాల పరిమితిలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యల కోసం మాత్రమే తిరుపతిలోని కలెక్టరేట్ వెళ్ళవలసి ఉంటుందని సాధ్యమైనంత వరకు మండల సమస్యలన్నీ మండల స్థాయిలోనే పరిష్కారమయ్యేలా ప్రయత్నిస్తామని ప్రజలందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేశారు.

## టైనీ టాట్స్ హైస్కూల్‌లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

సూళ్లూరుపేట, మే 3 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని టైని టాట్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. స్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన వి.మోక్షిత 590 మార్కులు సి.హెచ్. జీవంతిక 588 మార్కులు, వై.నెలిషా 587 మార్కులు, మిగతా విద్యార్థుల్లో 25 మంది 550 పైన మరో 50 మంది 500 పైన మార్కులు సాధించి తమ సత్తా చాటారు. సబ్జెక్ట్ వారీగా మాథ్స్‌లో 12 మంది తెలుగులో 8 మంది సోషల్‌లో 7 మంది సైన్స్‌లో ఒకరుఅత్యంత ప్రతిభను చూపి అత్యధిక మార్కులు సాధించారు. రాబోయే సంవత్సరంలో గతంలో కన్నా విద్యార్థిని విద్యార్థులకు మరింత మెరుగైన విద్యనందించి అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## యువశక్తితో వైఎస్ఆర్సిపి బలోపేతం అవుతుంది



వెంకటగిరి, మే 3 ప్రభాతవార్త: యువ శక్తితోనే వైఎస్ఆర్సిపి బలోపేతం అవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్జీఆర్ భవనంలో వైఎస్ఆర్సిపి యువతతో ఆయన సమావేశం నిర్వహించారు. ఐడి కార్డులతో కార్యకర్తలకు గుర్తింపు వస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి యువత ముందుకు రావాలని తెలిపారు. పార్టీ పదవుల భర్తీలో అర్హత, సేవాభావం ప్రధాన ప్రమాణాలుగా ఉంటాయని తెలిపారు. ప్రతి గ్రామంలో చురుకైన నాయకత్వాన్ని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. నియామకాల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తాం అని తెలిపారు. పదవులు పొందిన వారు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం యువత బాధ్యత అని చెప్పారు. ఐడెంటిటీ కార్డుల జారీతో కార్యకర్తలకు గుర్తింపు పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ ఆధ్వర్యంలో పేట పోలేరమ్మ జాతర



నాయుడుపేట, మే 3 ప్రభాతవార్త: నాయుడుపేట మండలం, టౌన్ నందు వెలిసియున్న నాయుడుపేట గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం 3తేదీ నుండి 6తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగును. తేదీ.3తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు ఘటం ప్రారంభమవుతుంది. 4తేదీ సోమవారం ఘటం పునః ప్రారంభం కానుంది అని తెలియజేశారు. 5తేదీ మంగళవారం ఉదయం అమ్మవారి గుడి పీఠం స్థాపన, రాత్రి 2.00 గంటల నుంచి అమ్మవారి ఊరేగింపు, తెల్లవారు జామున 5.00 గంటల నుండి 6.00 గంటల మధ్య అమ్మవారిని తాత్కాలిక గుడి నందు ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఎండోమెంట్ ఈవో నవీన్ కుమార్ తెలియజేశారు. 6తేదీ బుధవారం ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం వరకు అమ్మవారి దర్శనం, తదుపరి బలి పూజ తరువాత రాత్రి 8 గంటలకు అమ్మవారి నిమజ్జనము జరుగుతుంది. కావున భక్తులందరూ అమ్మవారిని దర్శించి, తరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆయన కోరారు.

## సురక్షిత తిరుపతి కోసం విస్తృత తనిఖీలు

-జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి,మే 3ప్రభాతవార్త: తిరుపతి నగరం సురక్షితంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంగా పోలీస్‌శాఖ కార్యాచరణ చేపట్టింది.నిత్యం వస్తున్న 70వేలమంది యాత్రికులకేగాక సామాన్య ప్రజలకు, భక్తులకు రక్షణ కల్పించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. తిరుపతి నగరంలో తరచూ ఆపరేషన్ వజ్రపహార్ నిర్వహిస్తూ పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఈగల్, రెవెన్యూ, ఆర్మ్డ్ రిజర్వ్, డాగ్ స్క్వాడ్ విభాగాల సమన్వయంతో భారీ తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం ప్రజలతో నేరుగా మమేకమై జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు గతంలో నేరాలకు పాల్పడిన రౌడీషీటర్లు, గంజాయి వినియోగదారులు ఉన్న నేపథ్యంలో వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వారి కార్యకలాపాలు నియంత్రణలో ఉంటే కాలనీకి మంచి పేరు వస్తుందని, ప్రజలందరి సహకారంతోనే సేఫ్ తిరుపతి సాధ్యం అవుతుందని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి , శ్రీనివాస రావు ,డీఎస్పీలు భక్తవత్సలం, ప్రసాద్, కొండయ్యనాయుడు, శ్యామ్‌సుందర్, శ్రీలత, గీతాకుమారి, సీఐలు రామకిశోర్, శ్రీనివాసులు, సునీల్‌కుమార్; ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## జనం మధ్యలో జన నాయకుని జన్మదిన సంబరాలు

### పార్టీలతో సంబంధం లేకుండా అభిమానుల హాజరు





శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి జన నాయకుడు మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు 71వ జన్మదిన వేడుకల్ని అభిమానులు అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ఓ వైపు ఎండలు దడ పుట్టిస్తున్నా ఖాతరు చేయక వివిధ పార్టీల నాయకులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు మసీదుల్లో ఆయనకు మంచి భవిష్యత్తు కల్పించాలని కోరుకుంటూ ప్రార్థనలు జరిపారు.ఉదయం నుంచి ఆయన ఇంటి వద్ద భారీ ఎత్తున ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి.ఆయన జన్మదిన సందర్భంగా ఉత్సాహం చోటు చేసుకుంది.ఇంటి వద్ద ఐదారు కేక్‌లను ఏర్పాటు చేసి కట్ చేసారు. ఆయన అభిమానులు, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల నుంచి బారీ ఎత్తున నాయకులు పార్టీలతో ప్రమేయం లేకుండా హాజరయ్యారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మంచి చేసే నాయకులను జనం ఎప్పుడూ మరువరు:** ఈ సందర్భంగా ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ అన్ని జన్మలకన్నా మానవ జన్మ అత్యుత్తమైనదని,ఈ జన్మలో మనకు భగవంతుడు కల్పించిన అవకాశాన్ని మానవ సేవకు అంకితం చేయాలన్నారు. ప్రజా సేవ చేసే అవకాశం అందరికి రాదని అయితే అవకాశం వచ్చినపుడు నిరుపేదలకు సేవలందించే నాయకులను జనం గుండెల్లోపెట్టుకుంటారన్నారు.ఆయన అభిమానుల్లో సంతోషం పెల్లుబికింది. స్థానిక రాజకీయ కారణాలతో పలువురు ఆయనకు చరవాణి ద్వారా తమ శుభాకాంక్షలను తెలిపారు. సీనియర్లు ఆశీర్వదించారు. యువకులు, ద్వితీయశ్రేణి నాయకులు పోటీలు పడి కేక్‌లు ఏర్పాటు చేసి కట్ చేయించారు. జనం గుండెల్లో గూడు కట్టుకున్న ఆయనకు పూల మాలలతో ముంచెత్తారు.దుశ్శాలువలతో పూలకిరీటాలతో సత్కరించారు. మరెన్నో జన్మదిన వేడుకల్ని జరుపుకోవాలని కోరారు. చరవాణి అయితే వందలాది మెసెజ్‌లు, విడది లేకుండా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం,వైకాపా, సిపిఐ,సిపిఎం,మజ్లిస్ నాయకులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనను ఆలింగనం చేసుకున్నారు.

## ఎండ తీవ్రత దృష్ట్యా అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టరేట్‌కు రావాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, మే 3 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం మీడియాకు తెలిపారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పి జీ ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాలయాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినితలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజేంద్రా... పది ఫలితాలు ఇలా వస్తే ఎలా!


- ఫలించని వంద రోజుల ప్రణాళిక - విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంలో పూర్తిగా విఫలం - రాష్ట్ర స్థాయిలో జిల్లా 24వ స్థానంలో నిలిస్తే ఇవి మెరుగైన ఫలితాలు అంటే ఎలా! - టెన్త్ విద్యార్థులపై విద్యా సంవత్సరం ప్రారంభం నుండి శ్రద్ధ వహించకుంటే ఫలితాలు మరింత దిగజారే అవకాశం



జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్

చిత్తూరు, మే 1 ప్రభాతవార్త: జిల్లాలో టెన్త్ పరీక్షలు పూర్తయినప్పటి నుండి ఎవరిని అడిగినా పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి నుండి పది స్థానాల్లోపు నిలుస్తోందని ఆశలు కల్పించారు. ఎట్టకేలకు టెన్త్ ఫలితాలు విడుదలైతే రాష్ట్ర స్థాయిలో జిల్లా 24వ స్థానంలోకి పడిపోయింది. టెన్త్ ఫలితాల్లో జిల్లా ఇంత ఘోరంగా విఫలం కావడానికి కారణాలు ఏమిటి! టెన్త్ విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాసంవత్సరంలో పాఠాలు చెప్పారా! విద్యార్థులను టెన్త్ పరీక్షలకు సిద్ధం చేశారా! అనే ప్రశ్నలు ప్రస్తుతం తలెత్తుతున్నాయి. జిల్లాలో మార్చి 16 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగిన టెన్త్ పరీక్షలకు 20,905 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 10,711 మంది బాలురు, 10,194 మంది బాలికలు వున్నారు. ఇందులో విడుదలైన పరీక్షా ఫలితాల్లో 16,033 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 7,630 మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, 8,403 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా టెన్త్ ఉత్తీర్ణతా శాతం 76.69 సాధించగా ఇందులో బాలికలు 82.42 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 71.24 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో 4,872 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. సాధారణంగా జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. విద్యాసంవత్సరం ప్రారంభం నుండి టెన్త్ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆడుతూ పాడుతూ పాఠాలు చెప్పినా జనవరి నాటికి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయవచ్చు. జనవరి నుండి టెన్త్ విద్యార్థుల కోసం జిల్లా విద్యాశాఖ ప్రత్యేక క్లాసులు పేరిట అదనంగా ప్రతి రోజు రెండు నుండి మూడు గంటల పాటు క్లాసులు పెడుతోంది. ఈ సమయాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులను చిత్తశుద్ధితో టెన్త్ పరీక్షలకు సిద్ధం చేస్తే జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి టెన్త్ ఫెయిల్ అయ్యే అవకాశం వుండదు. గత ఏడాది సైతం జిల్లా టెన్త్ ఫలితాల్లో 67.04 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు దక్కించుకుంది. ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం కొంత పెరిగినా రాష్ట్ర స్థాయిలో జిల్లా 24వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో జిల్లా 24వ స్థానంలో నిలిస్తే జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ టెన్త్ ఫలితాల్లో మెరుగైన స్థానంలో జిల్లా నిలిచిందని చెప్పడంలో అర్థం తెలియడం లేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించకపోవడం, బుక్కపట్నం డైట్ సీనియర్ లెక్చరర్ రాజేంద్రప్రసాద్‌ను ఎఫ్ఎసి డిఇఓగా నియమించడంతో జిల్లాలో టెన్త్ పరీక్షా ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదని జిల్లా విద్యాశాఖ కార్యాలయ వర్గాలు, ఉపాధ్యాయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. టెన్త్ విద్యార్థులను జనవరి నుండి పరీక్షలకు సన్నద్ధం చేయాల్సి వుంది. ఈ మేరకు విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక అంటూ విద్యార్థులకు షెడ్యూల్ ఇచ్చింది. అయితే ఈ వంద రోజుల ప్రణాళికను జిల్లా స్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడం, క్షేత్ర స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు విద్యార్థులను ఉపాధ్యాయులు పరీక్షలకు ఎలా సిద్ధం చేస్తున్నారనే విషయంను గమనించకపోవడం ప్రస్తుతం విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో కన్పిస్తుంది. సమన్వయలోపం, పర్యవేక్షణ లోపంతో ఈ సారి టెన్త్ పరీక్షా ఫలితాల్లో జిల్లాను అథఃపాతాళంలోకి నెట్టిన జిల్లా విద్యాశాఖ అధికారులు రానున్న విద్యా సంవత్సరంలోనైనా టెన్త్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టడానికి చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

## ఎండా కాలంపూర్తి అయ్యేవరకు... ఎసిలు బిగించరా?



శ్రీకాళహస్తి, మే 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి లోబావిలోనిర్మించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన అతిధి గృహంలో ఎసిలు పని చేయటం లేదు. ఈ సమస్యతో ఇక్కడ బసకు దిగిన వారు ఏసిలు పని చేసే గదుల్లోకి మారుతు న్నారు. అన్ని సదుపాయాలు కల్పిస్తున్న అధికారులు ఎసిలు బాగు చేయటానికి సమయం రాలేదంటున్నారు. వేసవి కాలం దాటుతున్నా ఎసిలు బాగు చేయటానికి టెండర్లు పిలిచామని,కాంట్రాక్టర్ రాలేదంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానం ఇంజనీరింగ్ పనులు తీరు ఔరా అని చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం కోట్లువెచ్చించి లోబావిలో గంగా సదన్,కైలాస సదన్ అనే పేరుతో అతిధి గృహాలు నిర్మించారు.ఇక్కడ 125 గదుల నిర్మించారు. ఎసి గదులు నిర్మించారు.ఇక్కడే టిటిడి డార్మెంటరీలను నిర్మించారు.ఆ హ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన గదులు పట్టణానికి దూరంగా ఉండటంతో ఇక్కడకు భక్తులు రావటానికి ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ బికె వెంకటేశులు పలుస ంస్కరణ లను అమలు చేస్తున్నారు. ఆలయంలో పలు సంస్కరణలను అమలు చేస్తున్న ఇఓ అతిధి గృహాలను పరిశీలించిన ఇఓ బికె వెంకటేశులు ఇక్కడ భక్తులను ఆకర్షించుటకు గదులను నింపుకొనుటకు పలు సదుపాయాలు కల్పించారు. ఇక్కడ దిగే భక్తులకు ఉచిత భోజనం, అల్పాహారం ఏర్పాటు చేసారు.అలాగే అక్కడకు చేరుకోవటానికి ఉచిత బస్సు సదుపాయం కల్పించారు. ఇక్కడ సెల్‌ఫోన్లు పని చేయకపోవట ంతో వైఫై సదుపాయం కల్పించారు. ఇక్కడ భద్రత ఏర్పాటు చేసారు.

**ఎసిల గురించి ఇఓకు తెలుసా? తెలియదా?:**


శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త ఇఓగాబాధ్యతలు చేపట్టిన బికె వెంకటేశులు నిత్యం పరిశీలనలు చేసుకుంటూ సంస్కరిసూనత పరిపాలన సాగిస్తున్నారు. అయితే లోబావిలోని అతిధి గృహాల్లో ఏసిలు పని చేసే విషయం తెలుసా? తెలియదా? అని చర్చించుకుంటున్నారు.అయితేఎండా కాలం ఎసిలు లేకుంటా ఎలా ఉండగలరు? అని చర్చించుకుంటున్నారు.కానీ అధికారులు ఎసిల మరమ్మత్తులకు టెండర్లు పిలిచామని కానీ టెండర్లు వేసిన వారు రావటం లేదంటున్నారు.మరి వేసవి కాలం పూర్తి అయ్యే వరకు ఎసిలు బాగు చేయరా? అని చర్చించుకుంటున్నారు. ఆలయాధికారులు ఒక్క ఆదాయాలనే కాదు భక్తుల సదుపాయం కూడా చూడాలికదా? అని చర్చించుకుంటున్నారు.

## శివయ్య సేవలో సుప్రీం కోర్టు జడ్జి



శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనబడింది. వరుస సెలవులతో ఓ వైపు భక్తులు మరో వైపు అతిధుల తాకిడి అధికంగా ఉంది.ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు జడ్జి పామిడిగుంట నరసింహా కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఇఓ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. జడ్జి కుటుంబసభ్యులకు అ ంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు.ఆలయ ప్రాశస్త్యం గురించి ఆలయ ఇఓ వివరించారు. స్వామి స్వయంభువు అని ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు ప్రత్యేకమని వివరించారు.అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వాగతం చెప్పిన వారిలో ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, జిల్లా జడ్జి అరుణ సారిక, మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథం, స్థానిక న్యాయస్థానాల జడ్జిలు బేబీరాణి, కృష్ణప్రియ, కోటేశ్వరరావు కోర్టు ప్రోటోకాల్ పర్యవేక్షకులు రవి, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఉన్నారు. ఏర్పాట్లును ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, సుదర్శనం నాయుడు, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

## వాజ్పాయ్ సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదం



రేణిగుంట మే 3 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధి లోని మర్రిగుంట వాజ్పాయ్ సర్కిల్ జాతీయ రహదారిపై ఒక కారు అతివేగంగా డివైడర్‌ను ఢీకొని గాలిలో ఎగిరి పల్టీలు కొట్టిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు శ్రీకాళహస్తి వైపు నుండి తిరుపతి వైపు జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న కారు మర్రిగుంట వాజ్పేయి సర్కిల్ వద్ద డివైడర్ ను ఢీకొని గాలిలోకి ఎగిరి పల్టీలు కొట్టింది. ముందు వెళ్తున్న కారును వెనుక వైపు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో పార్టీలు కొట్టిన కారులోని డ్రైవర్‌కు, పక్కన కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గాజులమండ్యం ఎస్సై హరీష తమ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపారు. గాయపడిన ఇద్దరిని పోలీసులు చికిత్స నిమిత్తం తిరుపతికి పంపారు. రోడ్డుపై అడ్డంగా పడిన కారులను పక్కన పెట్టించి ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు..

## మిరియాలు బాబా 67వ ఉరుసు మహోత్సవం



రేణిగుంట మే 3 ప్రభాతవార్త: రేణిగుంట పట్టణంలో మిరియాలు బాబా వీధిలో మహిమాన్విత ఆశ్రమంగా భక్తులచే పూజల అందుకుంటున్న మిరియాలు బాబా ఆశ్రమం(గౌసియా ఆశ్రమం) నందు 67వ ఉరుసు చందన మహోత్సవం మే నెల 8వ తేదీ శుక్రవారం నుండి 10 ఆదివారం వరకు జరుగుతుందని గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిరియాల బాబా ఆశ్రమం పీఠాధిపతి జుబేర్ హయత్ ఖాదరి తెలిపారు. హజరత్ మహబూబ్ సుల్తానుల్ ఔలియా (దస్తగిరి బావ) 67 ఉరుసు చందన మహోత్సవం, హజరత్ హయాత్ ఆలీషా ఖాదరీ 17వ గంధ ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుండే కాక తమిళనాడు రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు గంధ మహోత్సవంలో పాల్గొంటారు. బాబా దర్గా వద్ద భక్తులు బాబాకు దుప్పట్లు, చందనం, పూలు, పండ్లు, రొట్టెలు, బన్నులు, మిఠాయిలు భక్తి పూర్వకంగా సమర్పిస్తారు. ఆలయ నిర్వహకులు వాటిని దర్గా వద్ద చదివింపులు చేసి సమర్పించిన భక్తులకు ప్రసాదం రూపంలో ఇస్తారు. మూడు రోజులు పాటు ఉరుసు అత్యంత వైభవంగా జరుగుతుంది. మే నెల 8వ తేదీ శుక్రవారం నుండి 10 తేదీ ఆదివారం వరకు జరిగే ఉరుసు మహోత్సవంలో పాల్గొనాలని పీఠాధిపతి జుబేర్ హయాత్ ఖాదిరి భక్తులకు పిలుపునిచ్చారు. మత సామ రస్యానికి ప్రతీకలుగా కార్యక్రమాలని జరుగుతాయని తెలిపారు. శుక్రవారం బాబా ప్రియ శిష్యుడు దివంగత దాముర్రెడ్డి ఇంటి నుండి ఉత్సవంగా గంధం ఆశ్రమానికి చేరుకుంటు ందన్నారు. సాయంత్రం చిన్న పిల్లలతో మత సామరస్యానికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శనివారం ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ఖవ్వాలి విధ్వంసులతో కచేరి జరుగుతుందని చెప్పారు. ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఆ తరువాత అన్నసంతర్పణ చేస్తామన్నారు.

## పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: కంచర్ల శ్రీకాంత్



కుప్పం, మే 3 ప్రభాతవార్త: కుప్పం పట్టణ నడిబొడ్డున ఉన్న జమీందారు పార్కు అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వ విప్ కడ పీఏసీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. ఆదివారం ఆయన పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. సుమారు 10 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పార్కును ఆధు నీకరిస్తున్నట్లు తెలిపారు.పార్కు అభివృద్ధి బ్లూ ప్రింట్ ను పరిశీలించారు. జూన్ నెలలో సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా పార్కును ప్రారంభించేందుకు చ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు .కార్యక్రమంలో పి కే ఎం యుడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ,రాష్ట్ర నేత గోపీనాథ్,మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కానిపాకం వెంకటేష్, కౌన్సిలర్ సోమశేఖర్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ సతేంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి మే 3 ప్రభాతవార్త




శ్రీకాళహస్తి సిపిఐ కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి అధ్యక్షతన .ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి హాజరై జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్యం, శాస్త్రీయ సామాజికవాద లక్ష్యల సాధన కోసం 1959 మే 3న ఢిల్లీలో స్థాపించబడిన అఖిల భారత యువజన సమాఖ్య దేశవ్యాప్తంగా యువత హక్కుల కోసం పోరాడుతున్న సంస్థ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నారు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి ఆ మాటను గాలికి వదిలేసారని మండిపడ్డారు. తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో దేశంలో ఎంతోమంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉచిత ఇల్లు గాని ఉచిత వైద్యం గాని ఉచిత విద్యను రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి క్యాలెండర్ లో పేజీలు మారుతున్నాయి గానీ హామీలు ఉద్యోగాలు ఊసు ఎత్తలేదని మండిపడ్డారు. మరోపక్క ప్రతి నిరుద్యోగునికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చేటువంటి హామీను గాలికి వదిలేసారని మండిపడ్డారు. నిరుద్యోగులకు యువతకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఏఐటియుసి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని, చందు, మణికంత, సురేంద్ర ,సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## శివయ్య సేవలో ఎస్పి

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ఆదివారం తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఓ సాదాసీదా భక్తునిలా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. జిల్లా ఎస్పి ఏర్పాట్లను వారించారు.స్వామి అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకున్నారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ ధర్శనం ఏర్పాటు చేసారు. ఇక్కడ భక్తుల రద్దీని ఎస్పి సుబ్బరాయుడు ఓ సాధారణ భక్తునిలా పరిశీలించారు.క్యూలైన్ల పరిస్థితిని గుర్తించారు. వేదపండితులతో ఆశీర్వచనం అందించారు.ఏర్పాట్లును ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షించారు. వన్‌టౌన్ సిఐ ప్రకాష్‌కుమార్ ఉన్నారు.

## బీసీల ఐక్యతే మన బలంవారి అభివృద్ధే మన లక్ష్యం!

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి

శ్రీకాళహస్తి మే 3 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. క్రిష్ణయ్య ఆశీర్వాదాలతో శ్రీ కాళహస్తి నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితుడవడం గొప్ప గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నామని గుమ్మడి పూడి దశరథఆచారి అన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు పేరు బోయిన ధర్మయ్య యాదవ్ గారు, బాలిశెట్టి రాజేంద్ర , కొండారి సుబ్బరామయ్య , చావాలి శంకరయ్య, కూనాటి సుబ్రహ్మణ్యం , తాతంశెట్టి వెంకటరత్నం , గోళ్ళ వెంకటసుబ్బయ్య లతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి గుమ్మడి పూడి దసరదాచారిని ఆదివారం ఆయన నివాసంలో దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక, సమిష్టిగా ముందుకు వెళ్లే మార్గాలు విషయాలపై విస్తృతంగా చర్చలు సాగించి ముందుకెళ్లడానికి ప్రణాళికలను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాళహస్తి నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు న్యాయవాది ఎస్వి రమణ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ఏర్పేడు, మే 3 ప్రభాతవార్త




ఏర్పేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు ముని లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. 200506 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు, వారికి చదువు చెప్పిన గురువులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలవడం ఆనందంగా వుందని పలువురు వ్యక్తం చేశారు. అనంతరం పలువురు వేదికపై అలనాటి స్మృతులను గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అలనాటి గురువులు వనజాక్షి, వాసు, గౌస్, ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి విజయోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి మే 3 ప్రభాత వా ర్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులుతో కలసి బీజేపీ విజయోత్సవ వేడుకలను సోమవారం సాయంత్రం ఐదు గంటలకు బేరివారి మండపం వద్ద నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డిఆదివారం పత్రికల వారికి తెలిపారు. ఈ మేరకు బిజెపి కార్యకర్తలు శ్రేణులు అందరు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## మావిళిరెడ్డిగారి ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

మిట్టపాళ్యంలో సహస్ర హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

150 మంది గ్రామస్థులకు ఉచిత పరీక్షలు, మందులు

చంద్రగిరి, మే 3 ప్రభాతవార్త:




మావిళిరెడ్డిగారి నితిన్ రెడ్డి ప్రత్యేక చొరవతో మిట్టపాళ్యంలో ఆదివారం తిరుపతికి చెందిన సహస్ర హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది. నేటితరం యువతలో అడుగంటిపోతున్న సమాజిక స్పృహ, మానవతా విలువలను అప్పుడప్పుడు సజీవంగా వున్నాయని గుర్తు చేయడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయి. మిట్టపాళ్యంకు చెందిన మావిళరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి ప్రస్తుతం మండల పరిషత్ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఆయన తనయుడు మావిళిరెడ్డిగారి నితిన్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామస్థుల కోసం తిరుపతికి చెందిన కార్పొరేట్ హాస్పిటల్ సహస్ర హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ శారద, డాక్టర్ జగదీష్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. నితిన్ రెడ్డి సేవల పట్ల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాటులో నితిరెడ్డి స్నేహితులు వంశీ, వినయ్, హేమేంద్ర, జగదీష్, యశ్వంత్, కమల్, సంపత్, దేవా, రవికిషోర్ తమవంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీనియర్ మేనేజర్ ఎన్.మురళీకృష్ణ, నిర్వహక కార్యదర్శి సి.సురేష్, పిఆర్ఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ సిఎండి

తిరుపతి,మే 3ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు.

## సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్లు

–ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

తిరుపతి,మే 3ప్రభాతవార్త:



తిరుపతి నగరంలో సమస్యల పరిష్కారానికై టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909 అందుబాలో ఉంచామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. నగరంలో చెత్త తొలగించకపోవడం, నీరు సరిగా సరఫరా కాకున్నా, మురుగునీటి కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి తెలిపితే ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయ పనివేళల్లో టోల్ ఫ్రీ నెంబర్లు 08772256766, 9000822909 వినియోగించుకోవాలని కోరారు.

## సామంచి శ్రీనివాసులు సమక్షంలో బీజేపీలో యువకులు చేరిక

వరదయ్యపాలెం, మే 3, ప్రభాతవార్త



వరదయ్యపాలెం మండలం క్యాంపస్ టు దగ్గర జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు సమక్షంలో నూతనంగా వరదయ్యపాలెం మండలం నుంచి ఇద్దరు యువకులు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా అక్కడికి విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డిని కలిశారు. ఏఐఎఫ్ మండల కార్యదర్శి దయాకర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. అదేవిధంగా బాలసుబ్రమణ్యం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షులు దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షులు పురుషోత్తం, అన్వేష్, సూర్య నారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ - 2026

వరదయ్యపాలెం, మే 3, ప్రభాతవార్త



మండలంలోని కల్కి క్యాంపస్ టులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ తిరుపతి జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ 2026 తరగతులు ఆదివారం ప్రారంభమైయ్యాయి.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ లు వేర్వేరుగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కార్యకర్తలుకు దిశ నిర్దేశం చేశారు. వరదయ్యపాలెం మండలం వన్నెస్ క్యాంపస్ 2లో ఆదివారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జిల్లా ప్రశిక్షణ తరగతులు తిరుపతి జిల్లా సామంచి శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమైయ్యాయి. ప్రశిక్షణ తరగతుల ప్రారంభకులుగా తొలిరోజు తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాజి శ్రీనివాసులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బీజేపీని గ్రామీణస్థాయిలో బలోపేతం చేసేందుకు, ప్రపంచంలోనే భారతదేశాన్ని బలమైన శక్తిగా అగ్రస్థానంలో నిలిపేలా మోడీ జీ నాయకత్వం ఎంత అవసరమో, జనరంజక పాలనకై బీజేపీ పాలన ఎంత ఆవశ్యకతో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. అలాగే బీజేపీ పార్టీ సిద్ధాంతాలు,పార్టీ విధానాలు, దేశం కోసం, నీతి నిజాయితీగా పనిచేయాలని మండల అధ్యక్షులకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం పార్టీ శిక్షణ ఆరు కాలాంశాలు జరిగాయి. అనంతరం బీజేపీ జెండా ఆవిష్కరించారు. స్టేట్ జనరల్ సెక్రెటరీ నాగోతి రమేష్ నాయుడు,స్టేట్ స్పోక్ పర్సన్ ఎస్.కె బాజీ, శ్రీనివాసరాజు, నాగోతి హరికృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కార్యకర్తలకు ఆరు కాలాంశాలలో పార్టీ విధి విధానాలు సిద్ధాంతాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ముని సుబ్రహ్మణ్యం, టిటిడి బోర్డు నెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుపై 5శాతం రాయితీ

తిరుపతిరూరల్, మే 3 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల పరిధిలో నివసిస్తున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ ప్రకటించింది. ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించేవారికి 5శాతం రాయితీ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మాత్రమే పరిమితమైన ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుపై రాయితీ ఇచ్చేది. ఇప్పుడు గ్రామీణులకు కూడా ఈ అవకాశం కల్పిస్తుంది. మే 1 నుంచి మే 31,2026 వరకు ఈ రాయితీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ముందుగానే చెల్లిస్తే ఈ రాయితీ లభిస్తుందని తెలిపారు. గ్రామాల్లో పన్ను చెల్లింపులను ప్రోత్సహించడం, స్థానిక సంస్థల ఆధాయాన్ని పెంచడం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చడం ఈ నిర్ణయం వెనక ముఖ్య లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. సులభమైన విధానంలో పన్ను చెల్లింపు అవకాశం. గ్రామాభివృద్ధి పనులకు నేరుగా సహకారం ఉంటుంది. ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా పన్ను చెల్లించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ సదుపాయం కల్పించింది. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా, సంబంధిత గ్రామ పంచాయతీ వెబ్‌సైట్ లేదా సేవా కేంద్రాల ద్వారా చెల్లింపులు చేయవచ్చు. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, గడువులోపు పన్ను చెల్లించి రాయితీ పొందాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ 5శాతం రాయితీ కేవలం ప్రస్తుత ఆస్తి పన్నుపై మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. పాతబాకీలు ఉన్నవారికి, యూజర్ చార్జీలు, ఇతర పెనాల్టీలు ఉన్నవారికి వర్తించదని తెలిపారు.

## నేడు కుప్పంలో మంత్రి సవిత పర్యటన

కుప్పం, మే 3 ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సోమవారం కుప్పంలో పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు కుప్పం మండలం గుడ్ల నాయన పల్లి ,జరుగు గ్రామాల వ ద్ద జరుగుతున్న శ్రీ కోడెల రాయస్వామి జాతరకు మంత్రి హాజరవుతారు. సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అక్కడే ఉండి అనంతరం పెనుగొండకు రోడ్డు మార్గంలో బయలుదేరుతారు.

## 7 నుండి కళ్యాణ వెంకన్న వసంతోత్సవాలు

చంద్రగిరి, మే 3 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 7వ తేది గురువారం నుండి 3 రోజుల పాటు స్వామివారి వసంతోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో మొదటి రెండు రోజులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులకు వసంతోత్సవాలు నిర్వహిస్తారు. అదేవిధంగా వసంతోత్సవాలలో ప్రతి రోజూ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన సేవ నిర్వహిస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్ సేవ, వీధి ఉత్సవాలు నిర్వహిస్తారు. రెండవ రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు స్వర్ణ రథంపై స్వామివారు తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఈ నేపథ్యంలో మూడు రోజులు స్వామి కళ్యాణోత్సవాన్ని రద్దు చేశారు.

## చిన్నారెడ్డిని పరామర్శించిన గురువారెడ్డి..

రేణిగుంట మే 3 ప్రభాతవార్త

రేణిగుంట మండలం మల్లవరం కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఆదివారం చిన్నారెడ్డి స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిన్నారెడ్డిని గురువారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగారు. త్వరగా కోలుకొని ఆరోగ్యవంతంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి చలపతి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ రెడ్డి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు దొరై రాజు రెడ్డి, పార్లమెంటు బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి, మాజీ సర్పంచి సోహిందీ ఈశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు..

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు



తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం చిత్తూరు ,పలమనేరు ఎంఎల్ఎలు గురజాల జగన్మోహన్, అమరనాథరెడ్డి, టిడిపి నేత శ్రీధర్‌వర్మ కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



తిరుపతి,మే 3ప్రభాతవార్త:

ఎస్వీయూ హెల్త్ సెంటర్‌లో ఫార్మసిస్ట్‌గా సేవలు అందించిన దివంగత గుండాల పురుషోత్తం రెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమార్తె స్వరూప రాణి ఆధ్వర్యంలో తిరుపతి కపిలతీర్థం రోడ్డు లోని పద్మావతి వృద్ధాశ్ర మంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడుగుండాల గోపీనాథ్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి,,మహేష్, ప్రసాద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు

25, 26 తేదీల్లో ఎస్‌బిఐ ఉద్యోగుల సమ్మె



తిరుపతి,మే 3ప్రభాతవార్త:

దీర్ఘకాలిక పరిష్కారానికి నోచుకోని సమస్యల సాధనకు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్.బీ.ఐ) క్లరికల్ ఉద్యోగులు సమ్మెకు వెళుతున్నట్లు అఖిలభారత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. చంద్రశేఖర్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి చర్చించి సమ్మె కార్యాచరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశం తిరుపతి తిలక్ రోడ్డు బ్రాంచి ఎస్.బీ.ఐ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటివరకు ఆపేసిన మెసెంజర్, ఆర్మ్ గార్డుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. పెన్షన్ విధి విధానాల్లోని లోపాలను సవరించాలని కోరారు. పెన్షన్ లోకి ఆల్ పే కాంపొనెంట్స్ ను యాడ్ చేయాలన్నారు. 2019 నుంచి సర్కిల్ పరిధిలో బదిలీలు చేపట్టాలని కోరారు. ఔట్ సోర్సింగ్, క్రాస్ సెల్లింగ్ లో మిస్ సెల్లింగ్ తక్షణం నిలుపుదల చేయాలన్నారు. హెచ్‌ఆర్‌ఎంఎస్ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఫిజీషియన్ కన్సల్టేషన్ ఫీజులు, మెడికల్ ఫీజ్ రీఇంబర్స్ మెంట్ చార్జీలను ఇప్పటి ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. క్లరికల్ ఉద్యోగాలను పెంచాలన్నారు. ఈ సమావేశంలో రీజనల్ ఎస్.బీ.ఐ ఉద్యోగుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గిరిధర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రసాద్, పలువురు ఫెడరేషన్ నాయకులు, సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు. వాళ్లందరికీ ఏజీ గిరిధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ మునీశ్వర స్వామి సహిత సప్తమాత్రిక దేవి ప్రతిష్టాపన

పులిచెర్ల, మే 3, ప్రభాతవార్త

శ్రీ మునీశ్వర స్వామి సహిత సప్తమాత్రిక దేవిని ఆదివారం ప్రతిష్టించారు. ఈ ప్రతిష్టాపనకు ఉభయదారులుగా మల్లెల గంగయ్య వారి కుటుంబ సభ్యులు, మల్లెల మునిశేఖర్ వారి కుటుంబ సభ్యులు, మల్లెల రమణయ్య ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు, జి వెంకటాద్రి చంద్రశేఖర్ వారి కుటుంబ సభ్యులు వడ్లపల్లి వాస్తవ్యులు ప్రతిష్టాపన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు హెచ్‌ఎం రాజశేఖర్ దీక్షితులు, హెచ్‌ఎం షణ్ముగానంద దీక్షితులు, హెచ్‌ఆర్ మల్లేష్ భరద్వాజ్ దీక్షితులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.